# సింగరేణి పట్టాల ఘనత కేసీఆర్‌దే



శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు
- శ్రీరాంపూర్‌లో ఇంటింటా ముమ్మరంగా ప్రచారం

శ్రీరాంపూర్, అక్టోబర్ 30 : కోల్‌బెల్ట్ నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి స్థలాల్లో నివాసముంటున్న కార్మిక, కార్మికేతర కుటుంబాలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు వాటర్ ట్యాంక్ కాలనీ, శ్రీరాంపూర్ బస్టాండ్ కాలనీల్లో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయనతో పాటు నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజీత్‌రావు సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పట్టాలు ఇవ్వడమే కాకుండా కార్మికులకు 32 శాతం లాభాల వాటా కల్పిస్తున్నారని చెప్పారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి పవన్, ఉపాధ్యక్షుడు సంతోష్ చారి, మాజీ సర్పంచ్‌లు జక్కుల రాజేశం, గుంట జగ్గయ్య, రాజేంద్రపాణి, కమలాకర్‌రావు, కౌన్సిలర్లు పూదరి కుమార్, బెడిక లక్ష్మి, బౌతు లక్ష్మి, వంగ తిరుపతి, మం డల మహిళా అధ్యక్షురాలు రౌతు రజిత, వార్డు మహిళా అధ్యక్షురాలు భాస్కరి విజయ, నాయకులు కాశీరావు, పానుగంటి సత్తయ్య, రాయలింగు, మహేందర్, రఫీక్‌కాన్, కాటం రాజు, ప్రశాంత్, పెర్క సత్తయ్య, సోహెల్‌ఖాన్, సోమిశెట్టి సాయి, గుమ్ముల ప్రవీణ్, రవిగౌడ్, ఎల్లయ్య, విక్రం, ఐత రాజు, రాజేశ్వర్ రెడ్డి, తొంగల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లోని తొమ్మిదో వార్డు వాటర్ ట్యాంక్ కాలనీలో ప్రచారం చేస్తున్న విజీత్‌రావుకు తిలకం దిద్దుతున్న బీఆర్ఎస్ మహిళా వార్డు అధ్యక్షురాలు భాస్కరి విజయ

# రక్షణతో కూడిన ఉత్పత్తి చేపట్టాలి



రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

మందమర్రి, అక్టోబర్ 30: రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని రక్షణ కమిటీ కన్వీనర్(జీఎం డైరెక్టర్, పీ అండ్ పీ) జీ.నాగేశ్వర్ రావు అన్నారు. 54వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మందమర్రి ఏరియాలోని కేకే ఐదు గనిని బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ ఏజీఎం కేహెచ్ఎన్ గుప్తాతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్షణ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ సింగరేణిలో ఈ యేడు రికార్డు స్థాయిలో అతి తక్కువ ప్రమాదాలు నమోదయ్యాయని, అందుకు కృషి చేసిన కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్యకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. రక్షణ పై నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కమ్యునికేషన్ సెల్ ఏరియా కళాకారులు ప్రదర్శించిన రక్షణ చర్యలపై నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేస్తున్న గని మేనేజర్ శంకరయ్యకు బహుమతిని అందజేసి అభినందించారు. అడిషనల్ మేనేజర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కార్పొరేట్ కోన్వీనర్ కే.ప్రవీణ్‌విక్రం, ఎస్ఈఈ అండ్ ఎం సెంట్రల్ వర్క్‌షాప్ మెంబర్ పి.సాయినాథ్, సూపరింటెండెంట్ సర్వే ఆఫీసర్ మైనింగ్ సీహెచ్ శ్రీనివాసులు, కొత్తగూడెం ఏరియా సర్వే ఆఫీసర్ ఎం.ప్రదీప్‌కుమార్, అడిషనల్ మేనేజర్ ఎన్విరానమెంట్ జే.శ్రీనివాస రావు, ఏజెంట్ కేకే గ్రూప్ వీ రామదాసు, గని మేనేజర్ భూశంకరయ్య, కేకే గ్రూప్ ఇంజినీర్ రాంప్రసాద్, సేఫ్టీ కమిటీ సభ్యులు సంక్షేమ అధికారి కార్తీక్ పాల్గొన్నారు.

## నేడు ఆవిర్భావ సభ

గోదావరిఖని, అక్టోబర్ 30 : ఈ నెల 31న ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఉదయం 10 గంటలకు జెండావిష్కరణ, సాయంత్రం 5 గంటలకు జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోచం పేర్కొన్నారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏఐటీయూసీ యూనియన్ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని, 103 ఏళ్లుగా యూనియన్ దేశంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై సమ్మెలు, పోరాటాలు చేసి అనేక హక్కులు చట్టాలు సాధించిందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు గోసిక మోహన్, భాస్కర్, కనకయ్య, మహేందర్, విక్రం, వినయ్, సమ్మయ్య, జగన్నాథం, రమేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# అవినీతి, అక్రమాలను మొగ్గ దశలోనే అరికట్టాలి

- ఉద్యోగులు అవినీతి, అక్రమాలను అధికారుల దృష్టికి తేవాలి
- విజిలెన్స్ వారోత్సవాల్లో డైరెక్టర్లు



కొత్తగూడెం సింగరేణి : ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మాట్లాడుతున్న సింగరేణి డైరెక్టర్లు

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 30 :సింగరేణి ఉద్యోగులు విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూనే తమ చుట్టు పక్కల జరిగే అవినీతి, అక్రమాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని మొగ్గదశలోనే అరికట్టేలా సంస్థకు సహకరించాలని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యానారాయణరావు అన్నారు. డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర రెడ్డితో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరై విజిలెన్స్ వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ.. 'అవినీతిని తిరస్కరించండి.. దేశం పట్ల నిబద్ధతో కలిగి ఉండండి' అనే నినాదం ఈ ఏడాది విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ నెల 30 నుంచి వచ్చేనెల 5వ తేదీ వరకు కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాలు, గనులు, డిపార్ట్‌మెంట్లలో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు తమ కోరికలను నియంత్రించడం ద్వారా అవినీతికి దూరంగా ఉండగలరని అన్నారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ రాజేందర్‌రెడ్డి సమగ్రతా ప్రతిజ్ఞ ఉద్యోగులతో చేయించారు. కార్యక్రమంలో జీఎం సీపీపీ జక్కం రమేశ్, జీఎం పర్సనల్ బసవయ్య, జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, జీఎం ఐటీ రాంకుమార్ రావు, కార్పొరేట్‌లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## ఆర్జీ-1లో విజిలెన్స్ వారోత్సవాలు

గోదావరిఖని, అక్టోబర్ 30 : సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను జీఎం చింతల శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అవినీతి తిరస్కరించండి, దేశంపై నిబద్ధత కలిగి ఉండండి' అనే నినాదంతో ఈ యేడు విజిలెన్స్ వారోత్సవాల ఉద్దేశమని, ఎన్నో సహజ వనరులు అపరిమితమైన మానవ వనరులు ఉండి కూడా మనదేశం తగినంత వేగంగా అభివృద్ధి చెందకపోవడానికి కారణం అవినీతి ఒక ముఖ్య కారణమన్నారు. అవినీతిని నిర్మూలణకు కేవలం ప్రభుత్వం రూపొందించే చట్టాలు, నిబంధనలు మాత్రమే సరిపోవని ప్రతి ఒక్కరూ స్వార్థంను వీడి సామాజిక బాధ్యత కలిగి అవినీతి లంచగొండ తనంకు వ్యతిరేకంగా ఆచరణ ప్రారంభించాలన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్వోటూ జీఎం రాంమోహన్, డీవైపీఎం నరేన్ చక్రవర్తి, అధికారులు ధనలక్ష్మి, రాజం, ఆంజనేయులు, బాల సుబ్రమణ్యాం, శ్రీనివాస్, వీరారెడ్డి, సారంగపాణి ఉన్నారు.

### అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

జైపూర్, అక్టోబర్ 30: అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీటీసీ సంజయ్‌కుమార్ షూర్ అన్నారు. ఈ నెల 30 నుంచి నవంబర్ 5 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని అధికారులు, ఉద్యోగులతో సోమవారం సమగ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన అనేది ప్రతిఒక్కరూ తమ పిల్లలకు కూడ వివరిస్తే భవిష్యత్ తరం కూడ దేశంపై నిబద్ధత కలిగి ఉంటుందన్నారు. దేశ అభివృద్ధి, ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి అనేది ప్రధాన శత్రువుగా ఉందని తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, ఇతర అన్ని రంగాల వారు అవినీతి నిర్మూలనకు పాటు పడాలని, అప్పుడే భావితరాల వారికి సుసంపన్నమైన స్వచ్ఛమైన దేశంను అందించగలిగిన వారమవుతామని పేర్కొన్నారు. జీఎం ఈఅండ్ఎం బస్విరెడ్డి, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్‌సింగ్, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం ఎఫ్అండ్ఏ సుధాకర్, విజిలెన్స్ విభాగం అధికారి రామ బ్రహ్మం, డీజీఎం వేణుగోపాల్, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి పాల్గొన్నారు.

### కొత్తగూడెం ఏరియాలో ..

రామవరం, అక్టోబర్ 30 : కొత్తగూడెం ఏరియాలో సోమవారం నుంచి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వీకే 7లో, ఏరియా వర్క్‌షాప్‌లో అవగాహన సమావేశం జరిగింది. అనంతరం అధికారులు విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పిట్ సెక్రటరీ శనిగరపు శంకర్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ డేవిడ్, కుమార్‌రావు, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### గోలేటి జీఎం కార్యాలయంలో..

రెబ్బెన, అక్టోబర్ 30 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో జీఎం రవిప్రసాద్ ఉద్యోగులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, డీజీఎం(సివిల్) సతీశ్‌బాబు, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు పలువురు ఉన్నారు.



గోదావరిఖని: మాట్లాడుతున్న ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్



జైపూర్ : ఎస్టీపీపీలో అనినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు



రెబ్బెన : గోలేటి జీఎం కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఉద్యోగులు